మాజీ గవర్నర్‌కు సన్మానం



అబిడ్స్: మాజీ గవర్నర్ తమిళి సై సౌందర రాజన్‌ను గ్రేటర్ బీజేవైఎం నాయకుడు, భారతీయ యాదవ సేవా సమితి అధ్యక్షుడు బి.రాజేష్‌యాదవ్ ఘనంగా సన్మానించారు. సోమవారం ఆమెకు మెమొంటోను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ యాదవ్ మాట్లాడుతూ..తమిళి సై సౌందర రాజన్ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా, ఆర్థికంగా ఎదగడానికి ఎంతో కృషి చేశారన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



యాకుత్‌పురా: బోనాల ఉత్సవాల సందర్భంగా హరిబౌలీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రభాకర్, ప్యాట్రాన్‌గా నిరంజన్, సలహాదారులుగా రాజారత్నం, భరత్‌ప్రకాష్, రాందేవ్ అగర్వాల్, ఉపాధ్యక్షులుగా జగ్మహన్‌కపూర్, కృష్ణ, వినోద్, సంయుక్త కార్యదర్శిగా చేతన్‌కుమార్ సూరి, కార్యనిర్వాహక కార్యదర్శిగా క్రాంతికుమార్, కార్యవర్గ సభ్యులుగా రాజు, గోపాల్, బస్వరాజు, కన్యయ్య లాల్, దినేష్, లోకేష్ సుగంధి, రాంసింగ్ ఠాగూర్, ముఖేష్‌యాదవ్, రమేష్‌బాబును ఎన్నుకున్నారు.

గోల్కొండ బోనాల ఉత్సవాల కార్యాలయం ప్రారంభం

లంగర్‌హౌస్: బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహిద్దామని కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఉస్మాన్ హజ్రి, చైర్మన్ చంటిబాబు అన్నారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాల కమిటీ ఉత్సవాల నూతన కార్యాలయాన్ని లంగర్‌హౌస్ చౌరస్తా సమీపంలో చైర్మన్ చంటిబాబు ఆధ్వర్యంలో ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీకాంత్, సంతోష్‌గౌడ్, అనిత, నాయకులు చంద్రశేఖర్, ఆజం, అలీం తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



విజయనగర్‌కాలనీ: గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన సోమవారం ఆసిఫ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ కేవీ దయానంద్ తెలిపిన వివరాల ప్రకారం..ఈ నెల 2న అర్ధరాత్రి మెహిదీపట్నం ఎంఐజీహెచ్ కాలనీలో ఓ గుర్తుతెలియని (సుమారు 30 నుంచి 35 ఏళ్ల) వ్యక్తి స్పృహలేకుండా పడి ఉన్నాడని పోలీసులకు సమాచారం అందింది. సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులు ఆ వ్యక్తిని పరిశీలించగా అప్పటికే మృతిచెంది ఉన్నాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

బోనాలు తెలంగాణ సంస్కృతికి చిహ్నాలు



సంత్ రాహుల్‌దాస్ బాబాతో చంటిబాబు తదితరులు

గోల్కొండ: బోనాలు తెలంగాణ సంస్కృతికి చిహ్నాలు అని లంగర్‌హౌస్‌లోని సంఘం మఠం పీఠాధిపతి రాహుల్‌దాస్ బాబా 1008 అన్నారు. జగదాంబిక మహంకాళి బోనాల ఉత్సవాల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు కె.చంటిబాబు సోమవారం లంగర్‌హౌస్‌లోని రామ్ చంద్రజీ మఠాన్ని సందర్శించి రాహుల్‌దాస్ బాబా ఆశీర్వాదం తీసుకున్నారు. బోనాలు విజయవంతం చేయడానికి సహాయ సూచనలు అందించాలని ఈ సందర్భంగా ఆయన బాబాను కోరారు. ఆయనను కలిసిన వారిలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఎస్.శ్రీకాంత్, సురేష్‌గౌడ్ తదితరులున్నారు.

అభివృద్ధి పనులను పూర్తి చేస్తాం

మణికొండ: మున్సిపాలిటీ పరిధిలో గతంలో తీర్మానాలు చేసి ప్రారంభించిన పనులలో మిగిలిఉన్న వాటిని త్వరలోనే పూర్తి చేస్తామని మణికొండ మున్సిపల్ డీఈ శివసాయి అన్నారు. సోమవారం ఆయన పుప్పాలగూడ శ్మశాన వాటిక, మణికొండ నూతన మున్సిపల్ కార్యాలయాల్లో కొనసాగుతున్న పనులను ఏఈ సంజయ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్మశానవాటికలో సంప్, గ్యాలరీ తదితర పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. మున్సిపల్ కార్యాలయానికి బ్రిక్ వర్క్ పూర్తయి ఫాల్ సీలింగ్, ఫ్లోరింగ్ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. మరో రెండు నెలల్లో పనులన్నీ పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

యథేచ్ఛగా వ్యర్థాల డంపింగ్

- శాతం చెరువు కట్టపై పేరుకుపోతున్న వ్యర్థాలు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు



నయాకీలాలోని శాతంచెరువు కట్టపై వ్యర్థాలు

గోల్కొండ: గోల్కొండ నయాకీలా కందకాలను ఆనుకొని ఉన్న శాతం చెరువు అధ్వానంగా మారుతోంది. బల్దియా కమిషనర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు వచ్చి శాతంచెరువును పరిశీలించి వెళ్తున్నారు కానీ వారి ఆదేశాలు కింది‌స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు పర్యటించి వెళ్లగానే చర్యలు చేపడతున్నామని రెండు రోజులు శాతం చెరువులో పూడికతీత పనులు వ్యర్థాల తొలగింపు కార్యక్రమం చేపడుతున్నారు. వారం తిరగక ముందే పరిస్థితి మళ్లీ యథావిధికి వస్తోంది.

సెక్యూరిటీ గార్డుల తొలగింపుతో..

దశాబ్దం క్రితం ఈ చెరువుకు హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ వారు చెరువు కట్టకు ఇరువైపులా సెక్యూరిటీ గార్డులను నియమించారు. ఆ సమయంలో చెరువు కట్టపై వ్యర్థాల డంపింగ్ అయ్యేవి కావు. సెక్యూరిటీ గార్డుల తొలగింపు అనంతరం వ్యర్థాల డంపింగ్ యథేచ్ఛగా కొనసాగుతోంది. ఐదేళ్ల క్రితం చెరువు సుందరీకరణ చేపడతామని చెరువు కట్ట పొడవునా వాకర్స్ వే ఏర్పాటు చేసి చెరువు కట్టకు ఫెన్సింగ్ వేశారు. ఈ ఫెన్సింగ్ పట్టుమని మూడు నెలలు కూడా ఉండలేదు. ప్రతినిత్యం టన్నుల కొద్ది వ్యర్థాల డంపింగ్‌తో ఫెన్సింగ్ కాస్తా ధ్వంసమయ్యింది. పాత భవనాల శిథిలాలు, మృతి చెందిన జంతువుల కళేబరాలు చెరువు కట్టపై ప్రతినిత్యం దర్శనమిస్తున్నాయి.

వ్యర్థాల డంపింగ్ చేయకుండా చూడాలి..

ఆరు నెలల క్రితం బల్దియా వారు వ్యర్థాల డంపింగ్‌ను ఆపడానికి డీఆర్‌ఎఫ్‌కు చెందిన ఇద్దరు సెక్యూరిటీలను నిర్వహించారు. అయితే మూడు నెలల కాగానే ఆ సెక్యూరిటీ గార్డులను తొలగించారు. దీంతో వ్యర్థాల డంపింగ్ మళ్లీ ఊపందుకుంది. శాతం చెరువు కట్ట గుండా ప్రతినిత్యం వేలాది ద్విచక్ర వాహనాలు, రాకపోకలు సాగిస్తాయి. చెరువు కట్టపై చెరువుకు ఉన్న తూము వద్ద వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయాయి. ఇకనైనా చెరువు కట్టపై వ్యర్థాల డంపింగ్ చేయకుండా చూడాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

విస్తరిస్తున్న గుర్రపు డెక్క..

శాతంచెరువులో పూడికతీత చేపట్టకపోవడంతో గుర్రపుడెక్క విస్తరిస్తుంది. గుర్రపు డెక్కతో పాటు వివిధ రకాల పిచ్చిమొక్కలతో చెరువు ఒక పచ్చని తివాచీగా కనపడుతోంది. గత సంవత్సరం నుంచి పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమం చేపట్టిన దాఖలాలే లేవు.

విజృంభిస్తున్న దోమలు..

చెరువులో గుర్రపు డెక్క, చెరువు కట్టపై కుళ్లిన వ్యర్థాలు దుర్గంధాన్ని వ్యాపింపజేస్తున్నాయి. అట్టహాసంగా ప్రజా ప్రతినిధులు, వివిధ ఉన్నతాధికారులు వచ్చి దోమలను పూర్తిగా నిర్మూలించేందుకు డ్రోన్ ద్వారా దోమల నివారణకు పిచికారీ చేయిస్తామని ప్రకటనలు ఇచ్చి వెళ్లిపోతున్నారు. మరునాడే వారు చెప్పిన కార్యక్రమాలు అటకెక్కుతున్నాయి.

శాతం చెరువును అభివృద్ధి చేయాలి..



శాతం చెరువును సుందరీకరిస్తామని అధికారులు ప్రకటనలు కార్యరూపం దాల్చడం లేదు. రెండు దశాబ్దాలుగా బల్దియా కమిషనర్లు చెరువును సందర్శించి వెళ్తున్నారు తప్ప ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదరు. ఏదేమైనా శాతం చెరువును అభివృద్ధి చేయాలి.

– కామ్మెళ్ల జగదీష్, బంజార దర్వాజా, గోల్కొండ

బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం



సమావేశంలో ఆలయ కమిటీ ప్రతినిధులు

గౌలిపురా: ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల్లో భాగంగా పటేల్‌నగర్‌లోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఈసారి బోనాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సాకెళ్లి సర్వేశ్‌కుమార్, అధ్యక్షుడు కాలే శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆలయం వద్ద ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బోనాలను పురస్కరించుకొని ఆలయం వద్ద ఇప్పటికే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఆలయ కమిటీ ముఖ్య సలహాదారులుగా అల్లం శ్రీనివాస్, ఆదిల్ల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా మధుసూదన్ చారి, కోశాధికారిగా జి.నరేశ్ కుమార్ ముదిరాజ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గణపతికృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.నవీన్‌కుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో కాడీ మహేందర్

చాంద్రాయణగుట్ట: చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో జీహెచ్‌ఎంసీ ప్రత్యేక నిధులతో ఎప్పటికప్పుడు అభివృద్ధి చేపడుతున్నామని బీజేపీ భాగ్యనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, చాంద్రాయణగుట్ట కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కాడీ మహేందర్ అన్నారు. జంగమ్మెట్ డివిజన్‌లోని జయప్రకాష్ నగర్ నుంచి ఛత్రినాక వరకు రూ.16.70 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ..బస్తీల్లో నెలకొన్న సమస్యలపై పార్టీ కార్యకర్తలు ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జంగమ్మెట్ డివిజన్ అధ్యక్షుడు అనందేశీ ప్రభాకర్ రావు, నాయకులు సి.విజయ్ కుమార్, ప్రభాకర్, శుభోద్, కాపర్తి శ్రీనివాస్, అర్జున్, శ్రీకాంత్, సచిన్ పాల్గొన్నారు.

అభినందనలు



మహ్మద్ జాకీర్ అలీని అభినందిస్తున్న ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి

నాంపల్లి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని నాంపల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై మహ్మద్ జాకీర్ అలీ తెలంగాణ కఠిన సేవా పతకం అందుకున్నారు. ఈ సందర్భంగా ఏఎస్సై మహ్మద్ జాకీర్ అలీని నాంపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి అభినందించారు. భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలందించాలని ఆమె ఆకాంక్షించారు. పతకాన్ని అందుకోవడం సంతోషంగా ఉందని ఏఎస్సై మహ్మద్ జాకీర్ అలీ పేర్కొన్నారు.

నేడు కట్టమైసమ్మ బోనాలు

లంగర్‌హౌస్: అమ్మవారి శాంతి కోసం భవిష్యవాణిలో చెప్పినట్లుగా లంగర్‌హౌస్ వాసులు నేడు కట్టమైసమ్మకు బోనాలు సమర్పించాలని బుజిలీ మహంకాళి ఆలయ చైర్మన్ బోగి పరమేష్ కుమార్ అన్నారు. లంగర్‌హౌస్‌లోని కట్టమైసమ్మ ఆలయ పునర్‌నిర్మాణం, అమ్మవారి నూతన విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బోగి పరమేష్ కుమార్ మాట్లాడుతూ..గతంలో బోనాల సందర్భంగా రంగం సమయంలో భవిష్యవాణిలో అమ్మవారు కట్టమైసమ్మ ఆలయం అభివృద్ధి మరిచారని కోపోద్రిక్తులయ్యారన్నారు. ఆమె ఆదేశాల మేరకు ప్రస్తుతం ఆలయాన్ని అభివృద్ధి చేసి పునఃప్రతిష్ఠ చేస్తున్నామన్నారు. మంగళవారం అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, బోనాల సమర్పణ ఉంటుందని లంగర్‌హౌస్ వాసులు బంధుమిత్రుల సమేతంగా అమ్మవారికి బోనాలు సమర్పించాలన్నారు. ఈ పూజల్లో మాజీ కార్పొరేటర్ ఉదయ్‌కుమార్, వరదరాజ్, మధు, శివశంకర్, ఇంద్రసేనారెడ్డి, సర్విన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బక్రీద్ ఏర్పాట్లపై సమావేశం

గోల్కొండ: బక్రీద్ పండుగ ఏర్పాట్లపై నేడు తపాచబుత్రలోని ఎంకే కన్వెన్షన్ హాల్‌లో సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నామని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మోజంఖాన్, కౌసరుద్దీన్‌లు తెలిపారు. ఈ సమావేశానికి సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ జి.చంద్రమోహన్, అదనపు డీసీపీ ఎక్బాల్ సిద్దిఖితో పాటు ఏసీపీలు సయ్యద్ ఫయాజ్, విజయశ్రీనివాస్, మహ్మద్ మునావర్‌తో పాటు జోన్ పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్‌ల ఇన్‌స్పెక్టర్లు పాల్గొంటారని వారు తెలిపారు. సాయంత్రం 4 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



రేషన్ కార్డులను అందజేస్తున్న వెంకటేష్ తదితరులు

చార్మినార్: నూర్‌ఖాన్ బజార్‌లో సోమవారం కాంగ్రెస్ నాయకులు అస్గర్ అలీ బెగ్, రాజా అలీ మీర్జా ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం చార్మినార్, యాకుత్‌పురా, బహదూర్‌పురా నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీలు ముజీబుల్లా షరీఫ్, కె.రవిరాజ్, రాజేష్ కుమార్‌తో పాటు చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్‌చార్జి వెంకటేష్ లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ సౌకర్యం అందేలా చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హైదర్ అలీ జాఫ్రీ, అస్లాం షరీఫ్, ముస్తఫా ఆగా, అమీర్ హుస్సేన్ జాఫ్రీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ప్రత్యేక కృషి



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న దృశ్యం

అఫ్జల్‌గంజ్: విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ప్రత్యేక కృషి చేస్తున్నామని కళాశాల కార్యదర్శి ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కళాశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ..దేశంలోనే తెలంగాణ నెంబర్:1 స్థాయికి చేరిందన్నారు. ప్రిన్సిపాల్ గిరిధర్ ఆకుల మాట్లాడుతూ..విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ విద్యార్థులు రాణించే విధంగా ప్రత్యేక కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గాయత్రి, పావని, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పరామర్శ



మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్, కార్పొరేటర్లు

యాకుత్‌పురా: యాకుత్‌పురా రైల్వేస్టేషన్ సమీపంలో ప్రమాదవశాత్తు రైలు ఢీకొనడంతో సోమవారం మృతి చెందిన ఇద్దరు యువకుల కుటుంబసభ్యులను ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్, కార్పొరేటర్లతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యాకుత్‌పురా సోంటి ఫీర్ దర్గ ప్రాంతానికి చెందిన షాబుద్దీన్ (26) ఫైజాన్ (21) బక్రీద్ సందర్భంగా కొనుగోలు చేసిన మేకలకు పచ్చగడ్డి తెచ్చేందుకు సమీపంలోని యాకుత్‌పురా రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లారు. గడ్డిని కోస్తుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొనడంతో యువకులు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ పార్టీ అండగా ఉంటుందన్నారు.

బోనాల ఉత్సవాల్లో వృత్తిపని వారి పాత్ర కీలకం



గోల్కొండ: గోల్కొండ కోట ఆషాఢ మాసం బోనాల నిర్వహణలో వృత్తిపని వారి పాత్ర కీలకమైందని దేవీ ఉపాసకుడు ఎస్.రాజువస్తాద్ అన్నారు. సోమవారం ఆయన గోల్కొండ కోటలోని జగదాంబిక మహంకాళి ఆలయాన్ని దర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారి వృత్తి సంఘం మాజీ అధ్యక్షుడు బి.సాయిబాబాచారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అమ్మవారికి వంశపారపర్యంగా సేవలు చేస్తున్న వృత్తిపని వారికి ప్రభుత్వ గుర్తింపు లభించేందుకు 15 ఏళ్లగా బి.సాయిబాబాచారి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సేవా సమితి అధ్యక్షుడు బి.శ్రీకాంత్, మహంకాళి ఆలయ పూజారి బి.సురేష్, దుర్గాప్రసాద్ తదితరులున్నారు.

కుట్టు మిషన్ల పంపిణీ



మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న గిరిధర్‌రెడ్డి, వేణుగోపాల్‌రావు

యాకుత్‌పురా: పురానిహవేలీలోని సెట్విన్ శిక్షణ సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఎండీ వేణుగోపాల్‌రావు, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ దక్కన్ అధ్యక్షుడు జశ్వీందర్ బిర్గి, ఒకేషనల్ సర్వీసెస్ డైరెక్టర్ అర్చన జాజు, కార్యదర్శి సిమ్రాన్ మైని, డిప్యూటీ గవర్నర్ గుమ్మిడెల్లి శైలేష్, సెట్విన్ అకౌంట్స్ అధికారి సురేష్ బాబు పాల్గొన్నారు.

వేతనాలు అందక కార్మికుల అవస్థలు



పారిశుద్ధ్య పనులు చేపడుతున్న కార్మికులు

శాలిబండ: పాతబస్తీలోని మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు కొన్ని నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాంట్రాక్ట్ కంపెనీ తమకు ప్రతి నెల వేతనాలు సరిగ్గా చెల్లించకపోవడంతో తాము కుటుంబాలను పోషించలేని పరిస్థితులు నెలకొన్నాయని పారిశుద్ధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్ట్ కంపెనీల నిర్లక్ష్యం, జీహెచ్‌ఎంసీ మౌనమే కార్మికుల జీవితాలను మరింత కష్టాల్లోకి నెడుతున్నాయని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. మున్సిపల్ శాఖ వెంటనే జోక్యం చేసుకొని కార్మికులకు జీతాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



గన్‌పార్కు వద్ద నివాళులర్పిస్తున్న బండారు దత్తాత్రేయ



కోఠి డీఎంహెచ్‌ఎస్‌లో.. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్రనాయక్



నాంపల్లి క్రిమినల్ కోర్టులో..



గుడిమల్కాపూర్ గోల్డెన్ ప్యాలెస్ వద్ద.. జీవన్‌సింగ్ తదితరులు



లాల్‌దర్వాజా మోడ్ నెహ్రూ విగ్రహం వద్ద..



జియాగూడలో..మంగి కిషోర్ కుమార్ తదితరులు

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



మెథడిస్ట్ ఇంజనీరింగ్ కళాశాలలో..

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, సంస్థల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అసువులు బాసిన అమర వీరులకు నివాళులర్పించారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పలు ప్రాంతాల్లో మిఠాయిలు పంచుకొని సంబరాల్లో పాల్గొన్నారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో.. చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, చంద్రశేఖర్, శ్రీనివాస్



సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న పులిపాటి రాజేష్‌కుమార్ తదితరులు



మత్స్యశాఖ కార్యాలయంలో..చైర్మన్ మెట్టు సాయికుమార్, డైరెక్టర్ ప్రియాంక ఆల



గాంధీభవన్‌లో..నిర్మల్‌కుమార్ యాదవ్, సంజయ్‌కుమార్



చార్మినార్ వద్ద.. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తదితరులు



ఎల్బీస్టేడియంలో జెండాను ఆవిష్కరిస్తున్న స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి